# The 13th ASEM Summit (25-26 November 2021)

November 24, 2021

## 13వ ఆసియా-యూరప్ కూటమి (ఏఎస్ఈఎం) సదస్సు (25-26 నవంబర్ 2021)

నవంబర్ 24, 2021

"ఉమ్మడి వృద్ధి కోసం బహుళపక్ష వాదాన్ని బలోపేతం చేయడం" అనే థీమ్‌తో 13వ ఆసియా-యూరప్ కూటమి (ఏఎస్ఈఎం) సదస్సు 2021 నవంబర్ 25-26 తేదీల్లో వర్చువల్‌గా జరగనుంది. మొత్తం 51 సభ్య దేశాలు అలాగే ఆసియాన్ మరియు యూరోపియన్ యూనియన్‌లకు చెందిన ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్న ఈ సదస్సుకు సంబంధించి భారతీయ ప్రతినిధి బృందానికి గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు సారథ్యం వహించనున్నారు. ఏఎస్ఈఎం ప్రక్రియకు సంబంధించి 25వ వార్షికోత్సవానికి గుర్తుగా కూడా ఈ సదస్సు నిలవనుంది.

ఈ 13వ సదస్సును ఏఎస్ఈఎం అధ్యక్ష హోదాలో కాంబోడియా నిర్వహిస్తోంది. అనేక దేశాలు / ప్రభుత్వాలకు చెందిన అధిపతులు ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది. 2021 ఏడాదికి సంబంధించి ఏఎస్ఈఎం అజెండాలో బహుళపక్ష వాదం, మహమ్మారి తదనంతర సామాజిక-ఆర్థిక రికవరీ మరియు అభివృద్ధితో పాటు ఉమ్మడి ప్రయోజనాలు ఇంకా సమస్యలకు సంబంధించిన ఇతర ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలకు ప్రాధాన్యతనిస్తారు.

ప్రారంభ వేడుకతో పాటు, మొదటి ప్లీనరీ సెషన్ అదేవిధంగా సదస్సు యొక్క రిట్రీట్ సెషన్‌లలో కూడా ఉప రాష్ట్రపతి పాల్గొంటారు. సంస్కరించబడిన బహుళపక్షవాదం, మహమ్మారిపై పోరు అలాగే మహమ్మారి తదనంతర రికవరీ, ప్రపంచ వాతావరణ మార్పు (క్లైమేట్ ఛేంజ్)ను తగ్గించడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీ), సముద్ర (మారిటైమ్) రక్షణ మరియు భద్రత తదితర రంగాలపై అభిప్రాయాలను పంచుకుంటారు.

ఏఎస్ఈఎం అనేది ఆసియా మరియు యూరప్‌లోని దేశాల కోసం ఏర్పాటైన వేదిక. ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి అలాగే రాజకీయం మరియు భద్రత, ఆర్థిక మరియు ఫైనాన్షియల్ అలాగే సామాజిక-సాంస్కృతికం అనే తన మూడు మూల స్తంభాల నుండి ఉద్భవించిన విస్తృత స్థాయి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ వేదిక ఏర్పాటైంది. ఈ ఏఎస్ఈఎం కూటమి అనేది 51 సభ్య దేశాలు అలాగే యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఇంకా ఆగ్నేయాసియా దేశాల అసోసియేషన్ (ఆసియాన్) అనే రెండు ప్రాంతీయ సంస్థలతో కూడినది. ప్రపంచ

స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 65%, ప్రపంచ జనాభాలో 60%, ప్రపంచ పర్యాటకంలో 75%, ప్రపంచ వాణిజ్యంలో 55% వాటాకు ఈ కూటమిలోని దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ద్వైవార్షికంగా జరిగే ఈ ఏఎస్ఈఎం సదస్సుకు సంబంధించిన కార్యక్రమ నిర్వహణ అనేది ఆసియా అలాగే యూరప్‌నకు చెందిన దేశాల మధ్య మారుతూ ఉంటుంది. పరస్పర గౌరవ స్ఫూర్తి మరియు సమాన భాగస్వామ్యం అనే ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన రాజకీయ, ఆర్థిక, ఫైనాన్షియల్, సామాజిక, సాంస్కృతిక ఇంకా విద్యా రంగాల్లో ఆసియా మరియు యూరప్ మధ్య చర్చలు అలాగే సహకారం కోసం ఏఎస్ఈఎం ప్రక్రియ యొక్క అత్యంత ముఖ్యమైన కార్యక్రమం ఇది. ఏఎస్ఈఎం ప్రక్రియలో భారత్ 2006లో చేరింది. 2008లో నిర్వహించబడిన 7వ ఏఎస్ఈఎం సదస్సులో భారత్ మొట్టమొదటిసారిగా సదస్సు స్థాయిలో పాల్గొనడం జరిగింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.